Title Code: TELTEL 02105

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

# TELANGANA SHAAN

Telugu Daily

| Malkajgiri | Volume: 1 Issue: 173 | Friday, August 18, 2023 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/- |
|---|---|---|---|---|---|
| మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 173 | శుక్రవారం, ఆగస్టు 18, 2023 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజీలు : 4 | వెల : రూ.4 /- |


విలేకరులు కావలెను

తెలంగాణ షాన్

తెలుగు దినపత్రిక

నందు రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్చ‌ఛార్జ్‌లు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఆసక్తి గల యువతీ యువకులు

సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 99637 08331


# ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు షాక్....





## కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి పొంగులేటి ముఖ్య అనుచరుడు తెల్లం!

ఖమ్మం: మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ముఖ్య అనుచరుడు అయిన తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీకి షాకిచ్చారు. నిన్న మొన్నటి వరకు పొంగులేటితో నడుస్తూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన ఆయన.. అంతర్గత విబేధాలతో కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో హైదరాబాద్‌లో తన అనుచరులతో కలిసి ఆయన గులాబీ కండువా కప్పుకున్నారు. భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల నుంచి కూడా పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ స్వభావం తెలుసుకోవడానికి తెల్లం వెంకట్రావుకు నెలకంటే ఎక్కువ సమయం పట్టలేదని అన్నారు.

వెంకట్రావ్ నేపథ్యం ఇదీ..

తెల్లం వెంకట్రావు 2014లో మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి ఓడిపోయారు. ఆయన అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ భద్రాచలం భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2018 సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కొన్నినెలల నుంచి పొంగులేటితో కలిసి తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు.

# కాంగ్రెస్ వల్లే ఆ పదవుల్లో మోదీ, అమిత్ షా : మల్లికార్జున ఖర్గే



ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడిన ఘనత కాంగ్రెస్‌దేనని, దాంతోనే నరేంద్రమోదీ, అమిత్‌షా వంటి వ్యక్తులు ప్రధాని, హోంమంత్రి పదవులను చేపట్టగలిగారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో గురించి మాట్లాడుతుంటే.. మోదీ భారత్ తోడో అని నమ్ముతున్నారన్నారు. మణిపూర్ హింసాత్మకంగా మారి మూడు నెలలవుతున్నా ప్రధాని పర్యటించలేదని విమర్శించారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత 70 ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని మోదీ చాలాసార్లు విమర్శించారన్నారు. మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయి. వీపీసింగ్, హెడీ దేవేగౌడ, ఐకే గుజ్రాల్ ప్రధానులుగా పని చేశారన్నారు. తాము ప్రజాస్వామ్యాన్ని రక్షించామని, రాజ్యాంగాన్ని రక్షించామని, మోదీ ప్రధాని కావడానికి ఇదే కారణమన్నారు. అమిత్ షా కూడా కేంద్ర హోంమంత్రి అయ్యారని.. లేకపోతే ఇద్దరూ గుజరాత్‌లో ఉండిపోయేవారన్నారు. వ్యక్తి అహంకారం ఎప్పుడూ ప్రమాదకరమేనన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వచ్చే ఏడాది ఎర్రకోటపై జెండా ఎగురవేస్తానని మరోసారి మోదీ ప్రగల్భాలు పలికారని విమర్శించారు.

# ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి...!



**మేడ్చల్ :** ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రచారం నిర్వహిస్తామని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర జాయింట్ ఎన్నికల ప్రధాన అధికారి సర్ఫరాజ్ అహ్మద్ రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై సర్ఫరాజ్ అహ్మద్ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ.. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల్లోకి ఎన్నికల కమిషన్ సందేశం, ఓటరు ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. పట్టణ ప్రాంతాల్లో సామాజిక మాధ్యమాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్‌లు ఏర్పాటు జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యతపై ప్రచారం కల్పించాలని, 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి, ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2వ విడత ఓటరు జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల కంటే ముందే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, రెండో ఓటరు సవరణ షెడ్యూల్‌పై సమాచారం అందించాలని, ఆగస్టు 21న విడుదల చేస్తామని, సెప్టెంబర్ 19వ తేదీలోపు అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఎన్నికల సూపరింటెండెంట్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మతం కంటే మానవత్వమే ముఖ్యం : ఆజాద్ వ్యాఖ్యలపై ఆర్జేడీ నేత




న్యూఢిల్లీ : ఇస్లాం కంటే ముందుగానే హిందూమతం ఉందని కాంగ్రెస్ మాజీ నేత గులాం నబీ ఆజాద్ చేసిన వ్యాఖ్యలపై ఆర్జేడీ నేత, రాజ్యసభ ఎంపీ మనోజ్ ఝూ స్పందించారు. మతం, జాతీయత, నాగరికత, సరిహద్దులు వీటన్నింటి కంటే మానవత్వమే ముందు నిలవాలని స్పష్టం చేశారు. ఆజాద్ లేవనెత్తిన ప్రశ్నకు ఆయన మాటల్లోనే సమాధానం ఉందని చెప్పారు. ఆయన సూచిస్తున్న మార్గం గతం చేసిన గాయాలను మాన్పి అందమైన భవిష్యత్‌ను ఆవిష్కరిస్తుందని అన్నారు. మతం కంటే సమాజంలో మానవత్వం ఉందని, ఈ అవగాహనను సమాజం అవగతం చేసుకుంటే మతపరమైన తీవ్రవాదం సహజంగానే అంతరిస్తుందని మనోజ్ ఝూ పేర్కొన్నారు. భారత్‌లో ఇస్లాం కంటే హిందూ మతం అత్యంత పురాతనమైనదని అంతకుముందు గులాం నబీ ఆజాద్ చేసిన వ్యాఖ్యలపై హాట్ డిబేట్ సాగింది. హిందువుల నుంచి మత మార్పిడి వల్లే దేశంలో ముస్లింలు వచ్చారని, కశ్మీర్‌లో ముస్లింలు అందరూ కశ్మీరీ పండిట్ల నుంచి మత మార్పిడి అయిన వారేనని ఆజాద్ వ్యాఖ్యానించారు. దేశంలో ప్రతి ఒక్కరూ హిందూ ధర్మంలోనే జన్మించారని అన్నారు.

# ఇద్దరు భారతీయ పైలట్లు మృతి.. ఒకరు విమానాశ్రయంలో, మరొకరు విమానంలో




**న్యూఢిల్లీ:** వరుసగా రెండు రోజుల్లో ఇద్దరు భారతీయ పైలట్లు మరణించారు ఒక పైలట్ విమానాశ్రయంలో చనిపోగా, మరొక పైలట్ విమానంలో గుండెపోటు వల్ల మరణించాడు. ఇండిగో ఫ్లైట్ కెప్టెన్ గురువారం నాగ్‌పూర్ నుంచి పూణేకు విమానాన్ని నడపాల్సి ఉంది. బోర్డింగ్ గేట్ వద్దకు చేరుకున్న అతడు అక్కడ స్పృహకోల్పోయాడు. వెంటనే హాస్పిటల్‌కు తరలించగా ఆ పైలట్ అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కాగా, ఇండిగో పైలట్ బుధవారం రెండు సెక్టార్స్‌లో విమానాలు నడిపినట్లు తెలిసింది. తెల్లవారుజామున 3 గంటల నుంచి 7 గంటల మధ్య త్రివేండ్రం నుంచి పూణే మీదుగా నాగ్‌పూర్ వరకు విమానం నడిపాడు. ఆ తర్వాత 27 గంటలపాటు విశ్రాంతి తీసుకున్నాడు. గురువారం నాలుగు సెక్టార్లలో విమానాలు నడుపాల్సి ఉంది.

# ఖైరతాబాద్ గణనాథుడు అంటే తెలియని వారు ఉండరు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర వాసులు కూడా ఖైరతాబాద్ వినాయకుడిని చూసేందుకు తరలివస్తుంటారు. తమ మొక్కులను చెల్లించుకుంటారు భక్తులు. అంతటి ప్రాశస్త్యం ఉన్న ఖైరతాబాద్ గణనాథుడు.. ఈ ఏడాది శ్రీ దశమహా విద్యా గణపతి రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ వినాయక చవితికి 63 అడుగుల మట్టి వినాయకుడిని ఏర్పాటు చేస్తున్నట్టు ఉత్సవ కమిటీ ప్రకటించింది. విగ్రహానికి కుడి వైపున పంచముఖ లక్ష్మీ నరసింహా స్వామి, ఎడమవైపు వీరభద్ర స్వామి దర్శనమివ్వనున్నారని కమిటీ వెల్లడించింది.




# సబితక్క మనసు నిండా ఇంద్రన్న రక్తం... మంత్రి హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మనసు నిండా ఇంద్రన్న రక్తం ఉందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కోసం ఎంతో సాయం చేసిన మా సబితక్క అంటే తనకెంతో గౌరవం అని మంత్రి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో 30 పడకల ఆస్పత్రి ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు ఈ వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ షాన్

## సంపాదకీయం

# బలహీనతకు పరిష్కారం!

పామర దశనుండి పురుషోత్తమాన్ని అందుకోవడానికి చేసే సంఘర్షణ విశ్వనాథ, చలం ఇద్దరి రచనలలో కనిపిస్తుంది. యాదృచ్ఛికంగా జరిగిన ఒక సంఘటనను లేక గతాన్ని ఒక పీడకలగా భావించి యథావిధిగా జీవితాన్ని ఆనందంగా గడపాలనే ప్రయోజనాత్మకమైన ఉత్తమ సందేశాన్ని చలం 'మైదానం', విశ్వనాథ 'చెలియలకట్ట' రెండు నవలలు అందించలేకపోయాయి. చలం 'దైవ మిచ్చిన భార్య', విశ్వనాథ 'ఏకవీర' నవలల్లో కూడా ఇదే జరిగింది. సాంఘిక సంప్రదాయాల 'చెలియలకట్ట' దాటిన రత్నావళి, అనుకోని పరిస్థితులలో సామాజిక నియమాల ఉల్లంఘనానికి గురయిన ఏకవీర లాంటి స్త్రీలకు ప్రాణత్యాగమే శరణ్యమని ప్రతిపాదించారు విశ్వనాథ. శాంతిసాధనకు స్వేచ్ఛా ప్రణయమే మార్గమన్నారు చలం. స్వేచ్ఛా ప్రణయమంటే సామాన్యార్థంలో విశృంఖల ప్రేమ కలాపం కాదు, ప్రేమించకుండా ఉండలేని మహత్తర ప్రణయంతో స్వేచ్ఛగా ప్రేమిం చటం. చలాన్ని కాల్పనికవాది అంటే ఆయన వాస్తవిక దృక్పథం లేకుండా రచనలు చేశాడని కాదు. చలం సమకాలిక సాంఘిక సమస్యలను లేవనెత్తి తనకనుగుణమైన కాల్పనిక జగత్తును మలచు కున్నారు. అన్ని సమస్యలకు వ్యవస్థ మూలం కనుక అది విచ్ఛిన్నం కావాలని చలం వాదన. 'మైదానం' నవలలో హద్దులనతిక్రమించిన కథానాయిక రాజేశ్వరికి చివరికి మరణమే శరణ్యమవుతుందన్నది అనివార్య సాంఘిక సత్య నిరూపణ. వివాహం స్త్రీ స్వేచ్ఛను హరిస్తుందని, అది స్త్రీని వ్యవస్థకు బలిపశువుగా మారుస్తుందని చలం తన నవలలో చెప్పాడు. వివాహం మన భారతీయ జీవన విధానానికి వెన్నెముక వంటి దని, భారతీయ ఆత్మకు, వైదిక వ్యవస్థకు జీవనాడి వంటిదని, అది అవిచ్ఛిన్నంగా కొనసాగితేనే జాతి మనుగడ సాగింపగలదని విశ్వనాథ తన నవలలో చెప్పాడు. "మనసులేని వివాహ వ్యవస్థ వ్యర్థం," అని చలం భావన. "మనసు కోతి వంటిది. దాన్ని అదుపులో ఉంచాలి. వ్యవస్థ పటిష్టమైనది. వ్యక్తికి ఆత్మోన్నత్యం అవసరం," అని విశ్వనాథ అభిప్రాయం. విశ్వనాథ పాత్రలు కట్టుబాట్లు, సంప్రదాయాల వల్ల సుఖ పడలేదు. చలం పాత్రలు స్వేచ్ఛాగానం వల్ల సుఖ పడలేదు సరికదా సంఘనీతికి బలైపోయాయి. విశ్వనాథ నవలల్లో మానవుని మూలతత్వానికి, అంతరంగానికి మధ్య సంఘర్షణ కనిపిస్తుంది. చలం నవలల్లో స్త్రీ తనకు సహజమైన ఆర్ద్ర ప్రవృత్తి కారణంగా సంఘనీతికి ఆహుతైపోతుంది. సిద్ధాంత ప్రతిపాదన విషయంలో పరస్పర విరుద్ధ భావాలను తమ రచనలల్లో ప్రకటించినా, కళాస్రష్టలుగా విశ్వనాథ, చలం ఇద్దరూ కూడా సార్వకాలిక జీవిత సత్యాలను తమ రచనలలో ప్రతిబింబించారు. సిద్ధాంత ప్రతిపాదనలో వ్యవస్థను తీవ్రంగా ధిక్కరించిన చలం తన రచనలలో అడుగడుగునా సామాజిక వ్యవస్థ స్త్రీకి కల్పించే భద్రతా కవచాన్ని కాదనలేకపోయారు. సార్వకాలిక జీవిత సత్యాలకు, వ్యక్తికి మధ్య ఉన్న సమకాలిక సమాజాన్ని చూస్తూనే విశ్వనాథ వెనుకటి యుగపు ఆదర్శాల బూజును పట్టుకు వేళ్ళాడితే, చలం వందేళ్ళయినా ఆచరణ సాధ్యం కాని విశృంఖలపు అంచున నిలిచిన వైయక్తిక స్వేచ్ఛను తన రచనలలో చిత్రించారు. వ్యక్తిస్వేచ్ఛకు, ప్రేమకు మధ్య జరిగే సంఘర్షణను చలం 'శశిరేఖ' నవలలో చిత్రించారు. శశిరేఖకు ప్రేమ, స్వేచ్ఛా రెండూ ముఖ్యమే. ఒకదాని కోసం మరొకటి వదులుకోవడానికి సిద్ధంగా లేకపోవడమే ఆమె సమస్య. స్వచ్ఛమైన ప్రేమనూ స్వేచ్ఛనూ కోరిన స్త్రీ సమాజంలో ఇమడలేక పోతుందని చెప్పడం కోసమే చలం ఈ నవల వ్రాసినా వీటిని ఎలా సాధించడమో చెప్పలేదు. చలం 'మైదానం'లో రాజేశ్వరి, విశ్వనాథ 'చెలియలకట్ట'లో రత్నావళి ఇద్దరి జీవితాలు విశృంఖల వర్తనాన్ని ఎరిగినవే. ఇద్దరూ ముగ్ధలు. విశ్వనాథగారి రత్నావళి తొలుత ఎంత అమాయకురాలో తర్వాత అంత నెరజాణ. ఆమె విద్య నేర్చుకొని వివేకవంతురాలై చేసిన తప్పు తెలుసుకొని, పదిమందికి ఆ తప్పును చెప్పగలిగిన ముదితగా ఎదిగింది. జీవితేచ్ఛ నశించగా తనకు తానే ఉప్పెనకు లోనై పోయింది. ఇక్కడ ఉప్పెన ఆమె జీవితంలోని భావ సంఘర్షణకు సంకేతం. అస్తిత్వానికి, వ్యక్తితత్వానికి, అంతరంగానికి మధ్య సజీవ సంఘర్షణతో కూడిన పాత్ర రత్నావళి. తన్ను తాను ఉన్నతీకరించుకొని అంతరంగాన్ని అందుకోవటానికి ప్రయత్నించి తన బలహీనతకు పరిష్కారంగా, శిక్షగా అత్మాహుతి చేసుకొంది. చలం 'మైదానం'లో కథానాయిక రాజేశ్వరి కూడ అంతరంగంలోని సంఘర్షణల ఫలస్వరూపంగా మరణించింది. ఈ సంఘర్షణ వ్యక్తి స్వేచ్ఛకు వ్యవస్థకు మధ్య జరిగినది. ఏది ఎలా ఉన్నా వ్యవస్థను మన్నించితీరాలంటారు విశ్వనాథ. వ్యవస్థ విచ్ఛిన్నం కావల్సిందేనంటారు చలం. విశ్వనాథ 'చెలియలకట్ట', చలం 'మైదానం' వారి ఇద్దరి దృక్పథాలను ప్రతిబింబించే నవలలు. విశ్వనాథ పాత్రలు వ్యవస్థను కాపాడితే, చలం పాత్రలు వ్యవస్థలోని కుళ్ళును కడిగేసాయి. స్వేచ్ఛా ప్రణయంలో సుఖం ఉందని చలం చెప్పలేదు. స్వేచ్ఛగా బ్రతకమని మాత్రమే ఆయన చెప్పారు.

# మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్

## - తీవ్ర రక్తస్రావంతో బాలిక మృతి

**తెలంగాణ షాన్, ఆగస్టు 17:** పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామ శివారు శివపార్వతి నగర్ లో ఘటన పెద్దపల్లి పొట్టకూటి కోసం పరాయి రాష్ట్రం నుంచి కూలి పనుల కోసం వలస వచ్చిన ఓ మైనర్ బాలికను నలుగురు వ్యక్తులు అత్యాచారం చేయడంతో తీవ్ర రక్తస్రావమై బాలిక మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని శివ పార్వతి నగర్ లో ఈ అమానవీయ సంఘటన చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రం బాలగట్ జిల్లాలోని కజరి గ్రామానికి చెందిన నమిత అనే 16 సంవత్సరాల దినసరి కూలి గత రెండు సంవత్సరాలుగా తన అక్క బావలతో కలిసి పెద్దపల్లి పట్టణ శివారులోని శివ పార్వతి నగర్ లో ఓ కాంట్రాక్టర్ వద్ద భవన నిర్మాణ కార్మికురాలుగా పనిచేస్తుంది. ఈనెల 14వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ప్రాంతంలో బాలిక పనిచేసే ఇంటి కాంట్రాక్టర్ వద్ద పనిచేసే ఓ యువకుడు కూలి డబ్బులు చెల్లిస్తానని మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి నలుగురు వ్యక్తులు అత్యాచారం చేసి అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో తనను పని ప్రదేశం వద్ద వదిలేసి వెళ్లినట్లు మైనర్ బాలిక వాయిస్ రికార్డులో తెలిపింది. మైనర్ బాలికను పెద్దపల్లి ప్రాంతానికి చెందినట్లుగా భావిస్తున్న నలుగురు యువకులు అత్యాచారం చేసినట్లు సహచర కూలీలకు బాధితురాలు తెలుపుతుండగా తోటి కూలీలు వాయిస్ రికార్డు చేశారు. ఊహించని సంఘటనకు భయభ్రాంతులకు గురైన బాదితురాలి కుటుంబం పెద్దపల్లిని విడిచి బొలెరో వాహనంలో మధ్యప్రదేశ్ కు వెళుతున్న క్రమంలోని మార్గమధ్యంలో అత్యాచారానికి గురైన బాలిక చనిపోయినట్లు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మైనర్ బాలిక తో పని చేసే తోటి కూలీలు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఈ గ్యాంగ్ రేప్ కు పాల్పడిన నలుగురు వ్యక్తులను గుర్తించే పనిలో

# అనారోగ్యంతో చనిపోయిన పోలీసుల కుటుంబ సబ్యులకు ఆర్థిక సహాయం అందచేసిన రాచకొండ పోలీసు కమిషనర్





**తెలంగాణ షాన్, ఆగస్టు 17:** రాచకొండ పోలీసు కమిషనరేట్ కార్యాలయం (నేరేడ్ మెట్) నందు డి.యస్. చౌహాన్, ఐపిఎస్., రాచకొండ పోలీసు కమిషనర్ అనారోగ్యంతో మరిణించిన ఉప్పల్ ట్రాఫిక్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ యస్. లక్ష్మి రెడ్డి కుటుంబ సబ్యులకు భద్రత నుండి 7,74,793౹00 రూపాయిల చెక్కులు (బార్య లావణ్య కు 3,74,793/-, కొడుకు హృషీకేశి రెడ్డి కి 2 లక్షలు, కూతురు వైష్ణవి కి 2 లక్షలు) ఇవ్వడం జరిగింది. అదే విదంగా అనారోగ్యంతో చనిపోయిన భువనగిరి హెడ్ కానిస్టేబుల్ టి. విజయ బాస్కర్ రావు కుటుంబ సబ్యులకు 7,77,058౹00 రూపాయిల చెక్కులు (బార్య శోబ రాణి కి 5,77,058, కూతురు చరిస్మా కి 2 లక్షలు) ఇవ్వడం జరిగింది. వీరిద్దరికి తొందరగా పెన్షన్, ఉద్యోగం త్వరగా వచ్చేవిదంగా చర్యలు తీసుకోవాలని రాచకొండ సిపి గారు సంబదిత అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో డిసిపి అడ్మిన్ పి. ఇందిర, అడిషనల్ డిసిపి అడ్మిన్ వి. శ్రీనివాస్ రెడ్డి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి మరియు కుటుంబ సబ్యులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం: కాప్రా తహశీల్దార్ మతిన్





**మేడ్చల్ జిల్లా - తెలంగాణ షాన్, ఆగస్టు 17:**
మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మల్కారంలో ప్రభుత్వ స్థలం లోని పలు సర్వే నంబర్ 30 ,33 ,34 ,36 ,37, 38, 40, 737.గల పై అక్రమంగా నిర్మించిన రూములని కూల్చివేశారు. భూకబ్జాదారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని కాప్రా తహశీల్దార్ మతిన్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ వల్లే ఆ పదవుల్లో మోదీ, అమిత్ షా : మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ: ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడిన ఘనత కాంగ్రెస్‌దేనని, దాంతోనే నరేంద్రమోదీ, అమిత్‌షా వంటి వ్యక్తులు ప్రధాని, హోంమంత్రి పదవులను చేపట్టగలిగారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో గురించి మాట్లాడుతుంటే.. మోదీ భారత్ తోడో అని నమ్ముతున్నారన్నారు. మణిపూర్ హింసాత్మకంగా మారి మూడు నెలలవుతున్నా ప్రధాని పర్యటించలేని విమర్శించారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత 70 ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని మోదీ చాలాసార్లు విమర్శించారన్నారు. మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయి. వీపీసింగ్, హెడీ దేవేగౌడ, ఐకే గుజ్రాల్ ప్రధానులుగా పని చేశారన్నారు. తాము ప్రజాస్వామ్యాన్ని రక్షించామని, రాజ్యాంగాన్ని రక్షించామని, మోదీ ప్రధాని కావడానికి ఇదే కారణమన్నారు. అమిత్ షా కూడా కేంద్ర హోంమంత్రి అయ్యారని.. లేకపోతే ఇద్దరూ గుజరాత్‌లో ఉండిపోయేవారన్నారు. వ్యక్తి అహంకారం ఎప్పుడూ ప్రమాదకరమేనన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వచ్చే ఏడాది ఎర్రకోటపై జెండా ఎగురవేస్తానని మరోసారి మోదీ ప్రగల్భాలు పలికారని విమర్శించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ గురించి ప్రధాని మాట్లాడుతున్నారన్న ఖర్గే.. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ త్యాగాలు చేశారన్నారు.

# చంద్రయాన్ వర్సెస్ లూనా రేస్ జరుగుతోంది...

## ఏ మూన్ మిషన్ మొదట ల్యాండ్ అవుతుంది?

న్యూఢిల్లీ: భారతదేశం యొక్క చంద్రయాన్-3 మరియు రష్యా యొక్క లూనా-25 వచ్చే వారం చంద్రుని ల్యాండింగ్‌లకు సన్నద్ధమవుతున్నందున చంద్రుని యొక్క నిర్దేశించబడని దక్షిణ ధృవానికి రేసు వేగవంతమవుతోంది, ప్రతి మిషన్ ఆకాశంలో ఉత్కంఠభరితమైన పోటీకి మించిన ముఖ్యమైన చిక్కులను కలిగి ఉంది. చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంపై మొదటిసారిగా ల్యాండ్ అవ్వాలని యోచిస్తుండగా, లూనా-25 యొక్క వేగవంతమైన పథం కొత్త వెలుగును నింపిందని, నిపుణులు అంచనా వేస్తున్నారు. వారి ల్యాండింగ్ తేదీల సామీప్యత, సాధ్యమైన అతివ్యాప్తిం లూనా-25కి ఆగస్టు 21-23 మరియు చంద్రయాన్-3కి ఆగస్టు 23-24 ం ప్రపంచ పరిశీలనను తీవ్రతరం చేసింది. చంద్రయాన్-3, భారతదేశం యొక్క చంద్ర అన్వేషణ సిరీస్‌లో మూడవ మిషన్, ఈ సంవత్సరం జూలై 14న తన ప్రయాణాన్ని ప్రారంభించింది మరియు ఆగస్టు 5న విజయవంతంగా చంద్ర కక్ష్యలోకి ప్రవేశించింది. ఇది ప్రయోగించిన 40 రోజులలో సాఫ్ట్ ల్యాండింగ్ ప్రయత్నానికి సన్నాహకంగా దాని కక్ష్యను ఖచ్చితంగా సర్దుబాటు చేస్తోంది. బుధవారం, దాని అంతరిక్ష నౌక విజయవంతంగా ఐదవ మరియు చివరి చంద్ర-బౌండ్ కక్ష్య యుక్తికి లోనైంది, దానిని చంద్రుని ఉపరితలానికి దగ్గరగా తీసుకువెళ్లింది. ఇది ఇప్పుడు దాని మూన్-బౌండ్ యుక్తులన్నింటినీ పూర్తి చేసింది మరియు ఇప్పుడు ల్యాండర్ మాడ్యూల్‌ను ం ల్యాండర్ మరియు రోవర్‌తో కూడిన ం ప్రొపల్షన్ మాడ్యూల్ నుండి వేరు చేయడానికి సిద్ధం చేస్తుంది. 1976లో సోవియట్ కాలం నాటి దిగ్గజ లూనా-24 మిషన్ తర్వాత దాదాపు ఐదు దశాబ్దాల తర్వాత చంద్రుని అన్వేషణకు ఒక ముఖ్యమైన పునరాగమనం చేస్తున్న రష్యా, ఆగస్ట్ 10న లూనా-25ని ప్రయోగించింది. ఇది చంద్రునిపైకి మరింత ప్రత్యక్ష పథాన్ని చేరుస్తోంది, ఇది ఆగస్టు 21 నాటికి దాదాపు 11 రోజులలోపు ల్యాండింగ్‌కు ప్రయత్నించడానికి వీలు కల్పిస్తుంది. వేగవంతమైన ప్రయాణానికి మిషన్ యొక్క తేలికపాటి డిజైన్ మరియు సమర్థవంతమైన ఇంధన నిల్వ కారణంగా చెప్పబడింది, ఇది దాని గమ్యస్థానానికి తక్కువ మార్గంలో వెళ్లేందుకు వీలు కల్పిస్తుంది. "జాతి వైవిధ్యాన్ని చూపుతుందా? విశ్వ అన్వేషణ యొక్క గొప్ప పరిధిలో, ఆగమన క్రమం చంద్రుని ప్రకృతి దృశ్యాన్ని గణనీయంగా మార్చకపోవచ్చు. అయినప్పటికీ, ప్రతి మిషన్ నుండి పొందిన జ్ఞానం చంద్రుని గతం మరియు సంభావ్యత గురించి మన అవగాహనను మెరుగుపరుస్తుంది. విలువ ఉంది. మా ఉమ్మడి ప్రయత్నాల మొత్తంలో," బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ శాస్త్రవేత్త క్రిస్పిన్ కార్తీక్ చెప్పారు.

రెండు మిషన్ల వేర్వేరు రాక సమయాలలో కీలకమైన అంశం వాటి ద్రవ్యరాశి మరియు ఇంధన సామర్థ్యం. లూనా-25 కేవలం 1,750 కిలోగ్రాముల లీన్ లిఫ్ట్-ఆఫ్ ద్రవ్యరాశిని కలిగి ఉంది, ఇది చంద్రయాన్-3 యొక్క 3,800 కిలోల కంటే చాలా తేలికైనది. ఈ తగ్గిన ద్రవ్యరాశి లూనా-25ని మరింత ప్రభావవంతంగా వేగవంతం చేయడానికి అనుమతిస్తుంది, భారత అంతరిక్ష సంస్థ ఇస్రో ప్రకారం.

అంతేకాకుండా, లూనా-25 యొక్క మిగులు ఇంధన నిల్వ ఇంధన సామర్థ్య సమస్యలను తొలగిస్తుంది, ఇది మరింత ప్రత్యక్ష మార్గాన్ని చేపట్టేందుకు వీలు కల్పిస్తుందని ఇస్రో



మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ కె శివన్ వివరించారు. దీనికి విరుద్ధంగా, చంద్రయాన్-3 యొక్క ఇంధన-వాహక సామర్థ్య పరిమితులకు చంద్రునికి మరింత సర్క్యూట్ మార్గం అవసరం. అంతరిక్ష నౌక యొక్క కక్ష్య చంద్రుని వైపు స్లింగ్‌షాట్ చేయడానికి ముందు వరుస యుక్తుల ద్వారా క్రమంగా పెంచబడింది, ప్రయోగించిన దాదాపు 22 రోజుల తర్వాత దాని చంద్ర కక్ష్యలో ముగుస్తుంది. ఈ వ్యోమనౌక ల్యాండింగ్‌ల సమయాన్ని ప్రభావితం చేసే కీలకమైన అంశం ఆకాశంలో సూర్యుని మార్గం అని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ప్రోబ్స్‌ను తాకడానికి సెట్ చేయబడిన ప్రదేశాలపై సూర్యుడు ఉదయించాలి.

"రష్యా కూడా చంద్రుని మిషన్‌ను ప్రారంభించడం పట్ల నేను సంతోషిస్తున్నాను. అంతరిక్ష పరిశోధనలో ప్రపంచవ్యాప్త భాగస్వామ్యం మానవుని ఉత్సుకత మరియు ఆవిష్కరణల స్ఫూర్తిని పెంచుతుంది" అని మిస్టర్ శివన్ పిటిఐకి చెప్పారు.

"రెండు మిషన్లు చంద్రుని దక్షిణ ధృవాన్ని తాకాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. రాక యొక్క క్రమం మిషన్ ఫలితాలను గణనీయంగా ప్రభావితం చేయనప్పటికీ, ఇది కొత్త సరిహద్దులను అన్వేషించడానికి సామూహిక నిబద్ధతను బలపరుస్తుంది," అన్నారాయన. చంద్రుని ప్రకృతి దృశ్యం ప్రత్యేకమైనది మరియు విభిన్న సవాళ్లను అందిస్తుంది. మిషన్ యొక్క విజయం ల్యాండింగ్ క్రమం ద్వారా మాత్రమే నిర్ణయించబడదు. "చంద్ర అన్వేషణకు అధిక థ్రస్టర్ శక్తి మరియు అధునాతన సాంకేతికతలు అవసరం, ప్రతి ఒక్కటి మొత్తం విజయానికి దోహదపడుతుంది" అని మిస్టర్ శివన్ చెప్పారు. "మిషన్ ప్లానింగ్‌లో పేలోడ్ పరిగణనలు కీలకమైనవి. చంద్ర దక్షిణ ధ్రువం కోసం అన్వేషణ ఖచ్చితత్వం, సామర్థ్యం మరియు అనుకూలతను కోరుతుంది. భారతదేశం యొక్క మిషన్ అత్యున్నత థ్రస్ట్ విలువలను సాధించడంలో మా అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది, ఇది మా సాంకేతిక నైపుణ్యానికి నిదర్శనం" అని ఆయన చెప్పారు. అంతరిక్ష పరిశోధనలో ప్రపంచవ్యాప్త ఆసక్తిని పునరుద్ధరించే సమయంలో, భారతదేశం మరియు రష్యాలు చారిత్రక విజయాల శిఖరం వద్ద నిలిచాయి, రెండు దేశాలు భూమి యొక్క ఖగోళ పొరుగు రహస్యాలను వెలికితీసేందుకు మానవత్వం యొక్క అన్వేషణ యొక్క పథాన్ని రూపొందిస్తున్నాయి. ప్రపంచం గమనిస్తున్నందున, రెండు మిషన్లు చంద్రుని కూర్పు, దాని చరిత్ర మరియు వనరులు అధికంగా ఉన్న శరీరంగా సంభావ్యతపై సంచలనాత్మక అంతర్దృష్టులను అందించగలవని భావిస్తున్నారు. ఆరోగ్యకరమైన పోటీ వృద్ధికి ఉత్ప్రేరకం అని పేర్కొన్న కార్తీక్, చంద్రుని దక్షిణ ధృవానికి రేసు దేశాలు ఒకరి విజయాలు మరియు ఎదురుదెబ్బల నుండి నేర్చుకునే డైనమిక్ వాతావరణాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు. "ఈ పోటీ వినూత్న స్ఫూర్తిని ప్రేరేపిస్తుంది, మన స్పేస్‌ఫేరింగ్ సామర్థ్యాలను సమిష్టిగా మెరుగుపరుచుకునేలా చేస్తుంది." "మేము మా టైమ్‌లైన్‌కు కట్టుబడి ముందుకు సాగుతున్నాము. మా విధానం మన ఆర్థిక వాస్తవికతతో సరిపోయే సౌండ్ ఫిజిక్స్‌తో ముడిపడి ఉంది. ఖర్చు-సమర్థత పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, ఇది నక్షత్రాల కోసం చేరుకోకుండా మమ్మల్ని నిరోధించదు. మా లక్ష్యం నెరవేర్చడం. బాధ్యతాయుతమైన వనరుల నిర్వహణకు కట్టుబడి మన దేశం యొక్క ఆకాంక్షలు" అని శ్రీ కార్తీక్ జోడించారు. చంద్రుని దక్షిణ ధ్రువం దాని సంభావ్య నీటి వనరులు మరియు ప్రత్యేక భౌగోళిక లక్షణాల కారణంగా ప్రత్యేక ఆసక్తిని కలిగి ఉంది. సాపేక్షంగా అన్వేషించబడని ప్రాంతం భవిష్యత్ చంద్ర మిషన్‌లకు కీలకమైనది, US అంతరిక్ష సంస్థ NASA ద్వారా రాబోయే ఆర్టెమిస్-III మిషన్‌తో సహా, ఐదు దశాబ్దాల విరామం తర్వాత మానవులను చంద్రునిపైకి తీసుకెళ్లే లక్ష్యంతో ఉంది. "చంద్ర దక్షిణ ధ్రువం యొక్క నిర్దేశించబడని భూభాగం మన ఖగోళ పొరుగువారి గురించి మరింత లోతైన అంతర్దృష్టులను విప్పుతుందని వాగ్దానం చేస్తుంది.

తెలంగాణ షాన్
TELANGANA SHAAN
శుక్రవారం, ఆగస్టు 18, 2023
Friday, August 18, 2023

### ప్రభుత్వ అధికారుల ఇళ్లపై...

# లోకాయుక్త దాడులు




బెంగళూరు: కర్నాటకవ్యాప్తంగా పలువురు ప్రభుత్వ అధికారుల ఇళ్లు, కార్యాలయాలపై లోకాయుక్త అధికారులు గురువారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 48 ప్రదేశాలలో దాడులు కొనసాగుతున్నాయి. బెంగళూరు, బీదర్, కొడగు, చిత్రదుర్గ, దావణగెరె తదితర ప్రాంతాలలో లోకాయుక్త దాడులు గురువారం ఉదయం నుంచి కొనసాగుతున్నాయి. ఈ దాడులలో దాదాపు 200 మంది పోలీసు అధికారులు పాల్గొంటున్నట్లు లోకాయుక్త వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ అధికారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఆధారం చేసుకుని బెంగళూరులోని 10 ప్రాంతాలలో లోకాయుక్త దాడులు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. మడకెరె నగరంలోగల కొడగు అదనపు ఎస్పి నంజుండె గౌడ నివాసంలో సోదాలు కొనసాగుతున్నాయి. పెరియపట్న సమీపంలోని మకనహళ్లి గ్రామంలో నంజుండె గౌడ మామగారి ఇంట్లో కూడా సోదాలు జరుగుతున్నాయి. మైసూరు నగరంలో ఉన్న ఆయన బంధువుల ఇళ్లలో కూడా లోకాయుక్త సోదాలు కొనసాగుతున్నట్లు వారు చెప్పారు. మడికెరెలోని నంజుండె గౌడ నివాసంలో పెద్దమొత్తంలో నగదు, పత్రాలను లోకాయుక్త అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు వర్గాలు తెలిపాయి. బెలగావి నగర కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ అనిషశ్రీట్టార్ ఇంట్లో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. ధార్వాడ్‌లోని మిచిగన్ లేఅవుట్‌లో సంతోష్ నివాసం ఉంది. గతంలో ఆయన హుబ్బలి-దార్వాడ్ నగర కార్పొరేషన్‌లో పనిచేశారు. కొప్పల్‌లోని నిర్మిత సెంటర్ మేనేజర్ మంజునాథ్ బన్నికొప్ప నివాసంలో కూడా లోకాయుక్త సోదాలు జరుగుతున్నాయి. హులిగి పట్టణంలోని ఒక లాడ్జిలో ఆయన పెట్టుబడులు పెట్టినట్లు లోకాయుక్తకు ఫిర్యాదులు అందాయి. ఆ పట్టణంలో కూడా దాడులు జరిగాయి. ప్లానింగ్ సెక్షన్‌లో హరంగ్ డ్యాం సూపరింటెండెంట్ కెకె రఘుపతికి చెందిన మైసూరులోని విజయనగర్ ఫోర్త్ స్టేజ్‌లోని నివాసంపై కూడా లోకాయుక్త దాడులు జరిగాయి. ఈ దాడులకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియరావలసి ఉంది.

## కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అవార్డుల్లో తెలంగాణకే అగ్రస్థానం: మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్: తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. దేశానికి అన్నంపెట్టే స్థాయికి ఎదిగిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని మంత్రి సబిత ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అన్ని అవార్డుల్లో తెలంగాణకే ఎక్కువ దక్కాయన్నారు. జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకుంటున్నామని చెప్పారు. ఇబ్రహీంపట్నం దవాఖానను వంద పడకలకు అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు ఉపయోగపడేలా మెడికల్ కాలేజీ ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో 7.50 లక్షల మంది పిల్లలు చదువుకుంటున్నారని చెప్పారు.

## సిమ్ డీలర్లకు పోలీసు వెరిఫికేషన్ తప్పనిసరి: కేంద్ర మంత్రి వైష్ణవ్



న్యూఢిల్లీ: దేశంలోని సిమ్ కార్డు డీలర్లకు పోలీసు వెరిఫికేషన్ తప్పనిసరి చేసినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం తెలిపారు. అంతేగాక తప్పుడు కార్యకలాపాలకు అడ్డుకట్టవేసేందుకు పెద్ద సంఖ్యలో సిమ్ కనెక్షన్లను పొందే సౌకర్యాన్ని నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది మే నుంచి 52 లక్షల మొబైల్ కనెక్షన్లను ప్రభుత్వం నిలిపివేసినట్లు మంత్రి తెలిపారు. 67,000 మంది సిమ్ కార్డు డీలర్లను బ్లాక్‌లిస్టులో పెట్టామని, 300 ఎఫ్ఐఆర్‌లు వారిపై నమోదు చేయడం జరిగిందని ఆయన వివరించారు. తప్పుడు కార్యకలాపాలకు పాల్పడినందుకు దాదాపు 66,000 అకౌంట్లను వాట్సాప్ తనకు తానుగా బ్లాక్ చేసిందని మంత్రి చెప్పారు. అక్రమాలకు అడ్డుకట్టవేసేందుకు సిమ్ కార్డు డీలర్లకు పోలీసు వెరిఫికేషన్ తప్పనిసరి చేసినట్లు ఆయన చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించిన డీలర్లకు రూ. 10 లక్షల జరిమానా విధిస్తామని ఆయన చెప్పారు. దేశంలో మొత్తం 10 లక్షల మంది సిమ్ కార్డు డీలర్లు ఉన్నారని, పోలీసు వెరిఫికేషన్ కోసం వారికి తగినంత సమయం ఇస్తామని ఆయన వివరించారు. బల్క్ కనెక్షన్ల నిబంధనను టెలికమ్యూనికేషన్స్ శాఖ నిలిపివేసిందని, దీని స్థానంలో బిజినెస్ కనెక్షన్ అనే కొత్త విధానాన్ని ప్రవేశపెడతామని ఆయన చెప్పారు.

## వరదలతో కొట్టుకుపోయిన మట్టి.. హిమాచల్‌లో వేలాడుతున్న రైల్వే ట్రాక్..



షిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వర్షాలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. షిమ్లాతో పాటు అనేక ప్రాంతాల్లో భీకర స్థాయిలో నష్టం వాటిల్లింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వానల వల్ల రోడ్లు, ఇండ్లు కొట్టుకుపోతున్నాయి. సమ్మర్ హిల్ వద్ద ఉన్న షిమ్లా-కల్కా రైల్వే లైన్ డ్యామేజ్ అయ్యింది. క్లౌడ్‌బస్ట్ వల్ల భారీ వరద రావడంతో.. రైల్వే ట్రాక్ కింద ఉన్న మట్టి ఊడ్చుకుపోయింది.
దీంతో ఆ రైల్వే ట్రాక్ వేలాడుతోంది. దీనికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఇతర ప్రదేశాల్లోనూ రైల్వే ట్రాక్ అక్కడక్కడ ధ్వంసమైంది. హిమాచల్ ప్రదేశ్‌లో ఇప్పటి వరకు వర్షాల వల్ల మృతిచెందిన వారి సంఖ్య 81కి చేరుకున్నది.

## మంత్రి రజిని అలాంటిదేనట.. మాజీ మంత్రి ప్రత్తిపాటి ఫైర్



గుంటూరు: ధనార్జనే ధ్యేయంగా ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి రజని పనిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రజిని అవినీతి చిట్టాకు లెక్కే లేదని.. ఇంకా ఎంత దోచుకుంటారో తెలియదని అన్నారు. మంత్రి ఆరోగ్యశాఖను పూర్తిగా భ్రష్టుపట్టించారని విమర్శించారు. ఆస్పత్రుల్లో కనీసం మందులు కూడా అందుబాటు-లో ఉండట్లేదన్నారు. మంత్రి అవినీతిపై రాష్ట్రం మొత్తం కోడై కూస్తోందన్నారు. వైద్యారోగ్య శాఖలో పోస్టుల భర్తీ నుంచి బదిలీల వరకు అవినీతే జరుగుతోందని, భూవివాదం ఉన్నచోట తలదూర్చి సెటిల్‌మెంట్లు- చేస్తున్నారని ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. కుటుంబీకులను ముందుపెట్టి అవినీతి వ్యవహారాలను చక్కబెడుతున్నారని, చిలకలూరిపేట మున్సిపాలిటీ-ని అవినీతికి అడ్డాగా మార్చారన్నారు. పనులు చేయకుండానే రూ.2.70 కోట్ల బిల్లులు చేసుకున్నారని, ప్రజాధనాన్ని మంత్రి రజని సొంతానికి వాడుకుంటు-న్నారని విమర్శించారు. మున్సిపల్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది మొత్తం మంత్రి కుటుంబీకులేనని, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో రూ.50 లక్షల అవినీతి జరిగిందని ప్రత్తిపాటి పుల్లారావు తీవ్రస్థాయిలో ఆరోపించారు.

### అమెరికాలో భారతీయ విద్యార్థులకు చుక్కెదురు..!

# ఐదేళ్ల పాటు నిషేధం




ఉన్నత చదువులు చదివేందుకు ఎన్నో ఆశలతో అమెరికాకు వెళ్లిన పలువురు భారతీయ విద్యార్థులకు చుక్కెదురైంది. దాదాపు 21 మంది విద్యార్థులను అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు తిరిగి భారత్‌కు పంపారు. అమెరికాలోని పలు యూనివర్సిటీల్లో ఉన్నత చదువుల కోసం విద్యార్థులు అమెరికా వెళ్లగా.. సరైన పత్రాలు లేవంటూ అనుమతి నిరాకరించారు. వీసా ప్రక్రియలను పూర్తి చేసినాప్పటికీ.. ఆయా విశ్వవిద్యాలయాల నుంచి అడ్మిషన్లు పొందినా కూడా మెయిల్స్, సోషల్ మీడియా అకౌంట్లను తనిఖీ చేసిన అనంతరం అధికారులు తిరిగి వారిని భారత్‌కు పంపారు. అట్లాంట, శాన్‌ఫ్రాన్సిస్కో, షికాగోలో విద్యార్థులకు చేదు అనుభవం ఎదురైంది. భారతీయ విద్యార్థులను తిరిగి ఎయిర్ ఇండియా విమానంలో భారత్‌కు పంపారు. ఆయా విద్యార్థులు అమెరికాలో ప్రవేశించకుండా ఐదేళ్లపాటు పాటు నిషేధం విధించారు. సరైన డాక్యుమెంట్లు లేకపోవడంతోనే విద్యార్థులను తిప్పిపంపినట్లుగా తెలుస్తుంది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సైతం ఉన్నట్లు సమాచారం. ఈ వ్యవహారంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

## తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక : సీఎం కేసీఆర్



హైదరాబాద్ : తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ కొనియాడారు. ఈ నెల 18వ తేదీన సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా వారి కృషిని, పోషించిన చారిత్రక పాత్రను కేసీఆర్ స్మరించుకున్నారు. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు. విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నదని సీఎం తెలిపారు. తెలంగాణ స్వయం పాలనలో సబ్బండ వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం కల్పించామని, స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా పాపన్నగౌడ్ ఆశయాలను అమలు చేస్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు.

### బౌద్ధ మహిళతో బీజేపీ నేత కుమారుడు పరార్..

# పార్టీ నుంచి బహిష్కరణ




లేహ్: బీజేపీ సీనియర్ నేత కుమారుడు, బౌద్ధ మతానికి చెందిన ఒక మహిళతో కలిసి పారిపోయాడు. ఆ తర్వాత ఆమెను పెళ్లి చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో ఆ బీజేపీ నేతను పార్టీ నుంచి బహిష్కరించారు. కేంద్రపాలిత ప్రాంతమైన లడఖ్‌లో ఈ సంఘటన జరిగింది. 74 ఏండ్ల నజీర్ అహ్మద్, లడఖ్ బీజేపీ ఉపాధ్యక్షుడు. నెల రోజుల కిందట అతడి కుమారుడైన 39 ఏండ్ల మంజూర్ అహ్మద్, బౌద్ధ మతానికి చెందిన 35 ఏండ్ల మహిళతో కలిసి పారిపోయాడు. అనంతరం వారిద్దరూ కోర్టులో పెళ్లి చేసుకున్నారు. కాగా, ఈ సంఘటనపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కుమారుడు చేసిన తప్పునకు తండ్రిపై వేటు వేసింది. నజీర్ అహ్మద్‌ను పార్టీ నుంచి బహిష్కరించింది. బుధవారం బీజేపీ కార్యవర్గ సమావేశం అనంతరం లడఖ్ బీజేపీ చీఫ్ ఫుంచోక్ స్టాంజిన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ముస్లిం వ్యక్తి, బౌద్ధ మహిళ కలిసి పారిపోవడాన్ని లడఖ్‌లోని అన్ని మతాల వారు అంగీకరించరని అందులో తెలిపారు. అలాగే లడఖ్‌లో మత సామరస్యం, ప్రజల మధ్య ఐక్యతకు ఈ చర్య విఘాతం కలిగించిందన్నారు. బౌద్ధ మహిళతో కుమారుడు పారిపోవడం గురించి స్పష్టత ఇవ్వాలని నజీర్ అహ్మద్‌ను పార్టీ వివరణ కోరిందని, ఆయన స్పందించకపోవడంతో బీజేపీ నుంచి బహిష్కరించినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు బీజేపీ నుంచి తనను బహిష్కరించడాన్ని నజీర్ అహ్మద్ తప్పుపట్టారు. నెల కిందట తాను హజ్ యాత్రలో ఉన్నప్పుడు తన కుమారుడు, బౌద్ధ మహిళ కోర్టులో పెళ్లి చేసుకున్నారని తెలిపారు. వారిద్దరికీ ఎప్పటి నుంచో పరిచయం ఉందని, 2011లోనే వారు పెళ్లి చేసుకున్నారని చెప్పారు. అయితే కుమారుడి ఆచూకీ కోసం తాను ఎంతో ప్రయత్నించానని, వారిద్దరూ ఎక్కడ ఉన్నారో తనకు తెలియదన్నారు. ఈ పెళ్లిని తన కుటుంబం కూడా వ్యతిరేకించిందని చెప్పారు. అయినప్పటికీ తన కుమారుడు చేసిన తప్పునకు తనను బీజేపీ నుంచి బహిష్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ముందు పార్టీకి రాజీనామా చేయాలని తనను బలవంతం చేసినట్టు ఆయన ఆరోపించారు.

# మహిళపై పోలీసుల థర్డ్ డిగ్రీ

స్వాతంత్ర్య దినోత్సవం రోజునే పోలీసులు ఓ మహిళను అదుపులోకి తీసుకుని చిత్రహింసలకు గురిచేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అకారణంగా మహిళను అదుపులోకి తీసుకోవడంతో సదరు మహిళ ఎదురు తిరగటంతో ఆమెపై ఎల్‌బినగర్ పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. దీంతో బాధితురాలు తీవ్రంగా గాయపడి ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉంది. స్థానికుల వివరాల ప్రకారం%ఆా% వరలక్ష్మిమీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్ కాలనీ, రోడ్డు నంబర్ 4లో ఉంటోంది. తన కూతురు వివాహం నిశ్చయం కావడంతో ఆగస్టు, 15వతేదీ రాత్రి సరూర్‌నగర్‌లోని బంధువుల వద్ద డబ్బులు తీసుకునేందుకు వెళ్లింది. తిరిగి వస్తుండగా ఎల్‌బినగర్ సర్కిల్‌లో వరలక్ష్మిని ఎల్‌బినగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనను ఎందుకు అదుపులోకి తీసుకుంటున్నారని వరలక్ష్మిపోలీసులను ప్రశ్నించింది.



దీంతో మరింత రెచ్చిపోయిన పోలీసులు ఆమెను జీప్‌లో ఎక్కించుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పిఎస్‌కు వెళ్లిన తర్వాత మహిళపై ఇద్దరు కానిస్టేబుళ్లు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. దీంతో బాధిత మహిళ తీవ్రంగా గాయపడింది. ఈ విషయం పోలీస్ ఉన్నతాధికారికి తెలియడంతో మహిళను 16వ తేదీ ఉదయం వదిలేశారు.
పోలీసులు విచక్షణారహితంగా కొట్టడంతో మహిళ నడవలేనిస్థితికి చేరుకుంది. అకారణంగా తనను పోలీసులు తనను కొట్టారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. మహిళను తీవ్రంగా కొట్టడంతో ఆమె బంధువులు ఎల్‌బినగర్ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు, దీంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. మహిళ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై పలువురు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెండ్**

మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఆదేశాలు జారీ చేశారు. మహిళపై దాడి చేసిన విషయం తెలియగానే రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ విచారణ చేసి నివేదక సమర్పించాలని ఎల్‌బి నగర్ డిసిపిని సాయిశ్రీని ఆదేశించారు. విచారణ చేసిన డిసిపి నివేదికను సిపికి సమర్పించారు. దానిని పరిశీలించిన సిపి డిఎస్ చౌహాన్ హెడ్‌కానిస్టేబుల్ శివశంకర్, మహిళా కానిస్టేబుల్ సుమలతను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# నగర కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ లో చేరిన మహిళలు

## - కండువాలు వేసి స్వాగతం పలికిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ కరీంనగర్ బ్యూరోఆగస్టు : 17**
బిఆర్ఎస్,బిజెపి ప్రభుత్వాలలో మహిళలు అన్ని రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని గ్యాస్ ధరలతో పాటు పావలా వడ్డీ గాని రుణాలు గాని రావడం లేదని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో సవారన్ స్ట్రీట్ కు చెందిన యాభై మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారత కోసం నిరంతరం పాటు పడుతుందని ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పై భారం మోస్తూ పొదుపు సంఘాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.అందుకే మహిళలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్ల పద్మ,ముల్కల కవిత,అన్నే జ్యోతి,శారద,పద్మ,అనసూయ,సరళతో పాటు యాభై మంది మహిళలు పాల్గొన్నారు అని అన్నారు

# నాకు జరిగిన అన్యాయాన్ని సరి చేయండి

## - కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోండి - నా భర్త మరణం పై విచారణ జరిపించండి



**ఖమ్మం ఆగష్టు 17:** తన భర్త ధారావత్ దూప్లా మరణ పై విచారణ జరిపించి, జరిగిన అన్యాయాన్ని సరి చేయాలని, అదేవిధంగా తనను కులం పేరుతో దూషించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భాదిత మహిళా ధారావత్ బుజ్జి గురువారం ఒక ప్రకటనలో కోరారు. తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు తండాలో తాను తన భర్త దూప్లా ఉంటున్నామని, తన భర్త సుతారి పని నిమిత్తం ఈ సంవత్సరం జూన్ 1వ తేదీన ఖమ్మం కు వెళ్లాడని తన భర్తతో పాటు మరో ఎనిమిది మంది కూడా పోయారని పేర్కొన్నారు. ఓ భవనం పై పాత రేకులు ఊడదీస్తున్న సమయంలో తన భర్త దూప్లా కిందపడి పోవడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారని, పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ ఆసుపత్రి సహస్రలో చేర్పించగా జూన్ 6వ తేదీన మృతి చెందాడని తెలిపారు. ఈ ఘటనలో సుతారి మేస్త్రి వేము నరసింహారావు, భవన యజమాని బి. కిరణ్ కుమార్ తోపాటు సిఐ, ఎస్ఐలు సైతం సాధారణ కేసు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయగా గత నెల 25వ తేదీన దీనిపై విచారణ చేయించమని, ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి, తనకు తగిన న్యాయం చేకూర్చగలరని ఆమె విన్నవించారు.

# ప్రైవేటు ఆసుపత్రిలకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి ని సుందరీ కరణ చేస్తాను

## - ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట ఆగష్టు 17**
ప్రవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ జమ్మికుంట ఆసుపత్రి తీర్చిదిద్దుతానని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పాడి కౌశిక్ రెడ్డి గురువారం సాయంత్రం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలతో మాట్లాడి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఓ బాధితున్ని హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తరలించేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతానని, శిథిలావస్థలో ఉన్న మార్చురీ భవనాన్ని తీసివేసి దాని స్థానంలో అధునాతనమైన భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో వసతులు, డాక్టర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, కే డి సి సి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, తో పాటు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

## - వార్షిక తనిఖీల్లో భాగంగా మెట్పల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

## - పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు బేష్




**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 17 :**
ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని , ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ భాస్కర్ సూచించారు. గురువారం వార్షిక తనిఖీ లో భాగంగా మెట్పల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాయిద బలగాలచే గౌరవ వందన స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకున్నారు డ్యూటీ పరంగా, ఆరోగ్యపరంగా ఏమైనా సమస్యలు ఉన్నాయని సిబ్బందిని అడిగారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చు నని అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 15 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాలు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. ఈ సందర్భంగా మెట్ పల్లి పట్టణ%శీ%లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న సిసి కెమెరాల ను అనుసంధానం చేస్తూ పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేసే కంట్రోల్ రూమ్ ని జిల్లా ఎస్పీ ప్రారంభించారుఈ కార్యక్రమంలో డిఎస్పీ రవీంద్రరెడ్డి, సి.ఐ లక్ష్మీనారాయణ, ఎస్సై శ్యామ్ రాజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీయే

## - బి.ఆర్.ఎస్,బి.జె.పి పార్టీలను గద్దె దించేందుకు కాంగ్రెస్ సైన్యంసిద్ధంగా ఉంది

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 17**
ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్ష సమావేశం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా %బా×జజ% సభ్యులు,టిపిఎస్సి ఉపాధ్యక్షులు భద్రాచల శాసనసభ్యులు లిపొదెం వీరయ్య లి,కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రివర్యులు లిపరమేశ్వర్ నాయక్ లి పాల్గొనడం జరిగింది......ఈ సమీక్ష సమావేశాన్ని ఉద్దేశిస్తూ ముఖ్య అతిథులు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మరియు దేశంలో జరుగుతున్న హింసాత్మక దోపిడీ పాలనను అంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్ని విధాలా సిద్ధంగా ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అంటుతూ ప్రజా జీవనం భారంగా మారింది అని,ప్రతి వస్తువుపై జీఎస్టీని వసూలు చేస్తూ ఆ ప్రజాధనాన్ని ఏం చేస్తున్నారని, మణిపూర్ మహిళలపై జరుగుతున్న అకృత్యాలగానే ప్రతిరోజు దేశంలో ఎక్కడో ఒకచోట మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, నల్లతనాన్ని వెనక్కి తీసుకొస్తానని ఒకాయన దేశ ప్రధానిగా గద్దనికితే, దళితుడే తొలి




ముఖ్యమంత్రి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అని, ప్రతి నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తాను అని అబద్ధపు హామీలతో ముఖ్యమంత్రిగా గద్దెనికి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేశారని. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంరక్షక పాలనను సాగిస్తామని వారు మాట్లాడారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని బిజెపినాయకుల ధర్నా

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తి




**చిరుమామిడి కరీంనగర్ బ్యూరోఆగస్టు 17**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గురువారం ఉదయం 11.00గలకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి మాట్లాడుతూ కెసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ ఇండ్లు,అర్హులైన పేదలందరికీ ఎలాంటి షరత్ లు లేకుండా గృహలక్ష్మి పథకం అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. దళితులు అందరికీ దళిత బందు ఇవ్వాలి,అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చెయ్యాలి,57 సం.లు నిండిన వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు వెంటనే కొత్త పించిన్లు మంజూరు చెయ్యాలి, బీసీ బందు అందరికీ ఇవ్వాలి, అకాల వెంటనే అమలు చెయ్యాలని అలాగే గ్రామంలో గ్రామ సభ లో బహిరంగంగా ఆర్థిక గా వెనుకబడిన వారిని గుర్తించి బీసీ బంధు మంజూరు చేయాలి కానీ వారు దొంగ లాగా లబ్ది దారులను ఎంపిక చేసి చెక్ లు ఇవ్వడం సిగ్గు చేటు, కొకాపేట్ భూముల అమ్మకంలో రూ.1000 కోట్లు నష్టం జరిగిందని, ఆరోపించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తన బంధువులు,బినామీలు,తనతో సంబంధాలు ఉన్నవారికే భూములను విక్రయించారని ఆరోపించారు. గతంలో ఎకరా రూ.60 కోట్లకు అమ్ముడు పోయిన చోట కేవలం రూ.40 కోట్లకు ఎకరా చొప్పున విక్రయించారని ఆరోపించారు.దేశ,విదేశీ కంపెనీలు టెండర్లలో పాల్గొంటాయని ప్రభుత్వం చెప్పిందని... కానీ వాస్తవం మరోలా ఉందని అన్నారు.
వేరే కంపెనీలేవీ టెండర్లలో పాల్గొనకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారు అని అన్నారు , అలాగే ప్రజల దృష్టి మరలిచడం లో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దిట్టా అని మరోసారి నిరూపించుకున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు , రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు వారి ఓటు ద్వారా మిమ్మల్ని ఫామ్ హౌస్ కి పంపించడం ఖాయమని దిమా వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దుడ్డేల లక్ష్మి నారాయణ,మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బోయినీ వంశీ కృష్ణ, వంగర మల్లేశం,మండల అధికార ప్రతినిధి ఎరుకొండ తిరుపతి,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గుల్ల సాయి కృష్ణ,బూత్ అధ్యక్షులు పిల్లి తిరుపతి,శ్రీమంతుల వెంకటస్వామి,గుల్ల సంపత్,కునా ముత్తయ్య, ఉపసర్పంచ్ కున పోచయ్య,గందే చిరంజీవి, గుళ్ళ మధు తదితరులు పాల్గొన్నారు.







# నాడు అక్రమం...! నేడు సక్రమమా...?

- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్, రెవెన్యూ అధికారులు
- రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణదారులు
- ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు







**మేడ్చల్ జిల్లా : తెలంగాణ షాన్, ఆగస్టు 17:**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జోరుగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు అడ్డుకోవలసిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో మరింత రెచ్చిపోతున్నారు. గతంలో అక్రమ నిర్మాణాలు అని తేల్చి తొలగించిన నిర్మాణాలను తిరిగి చేపడుతు భూ కబ్జాదారులు అధికారులకు సవాలు విసురుతున్న స్పందించే నాధుడు లేడు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి జవహర్ నగర్ లోని ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని చేపడుతున్న నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ భూములను భూకబ్జాదాల చెర నుండి విడిపించి ప్రజా అవసరాలకు వినియోగించేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని వారు కోరుతున్నారు

# బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అరెస్టుకు నిరసనగా ఖమ్మం జిల్లా లో ధర్నా



**ఖమ్మం ఆగష్టు 17:** ఖమ్మం జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్ కృష్ణయ్య అక్రమ అరెస్టు ను నిరసిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి , యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగ రామాచారి మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష కేజీబీవీ యుఆర్ఎస్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ , మినిమం టైమ్స్ స్కేల్ వెంటనే అమలు చేయాలని పాఠశాల విద్య కమిషనర్ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన ప్రదర్శన తెలుపుతున్న ఆర్ కృష్ణయ్య ను అరెస్టు చేసిన తీరు బీసీ సమాజాన్ని కించపరిచేలా ఉందని శ్రీనివాస్ మండిపడ్డారు.

Edited, Printed, Published and Owned by **Ramancharla Srikanth** & Printed at **RK PRINTERS**, # 1-7-210/2, Kamala Nagar, Opp ECIL Bus Stop, ECIL, Hyderabad, Telangana - 500062 &
Published from Sri Lakshmi Narsimha Colony, Flat No.106. Balaji Nagar, Kapra, Medchal Dist., Telangana - 500087. **Title Code: TELTEL 02105**. Editor: **RAMANCHARLA SRIKANTH**, Mob: **9963708331**, Email: rcsrikanth143@gmail.com